



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 25 నవంబర్ 2025


# ఎట్టకేలకు సర్పంచుల ఎన్నికలు

## రిజర్వేషన్ లు ఖరారు.



**చేగుంట:: మేజర్ న్యూస్::**

– సర్పంచుల పదవీకాలం ముగిసిన 21 నెలల తర్వాత సర్పంచుల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడంతో ఎన్నికల ప్రక్రియ మొదలైంది. 2026 మార్చులోగా గ్రామపంచాయతీల ఎన్నికలు జరగకపోతే కేంద్ర ప్రభుత్వ నిధులు 3000 కోట్లు వెనక్కి మళ్ళీ పోతాయి అన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న సంకల్పంతో,మొట్టమొదట గ్రామపంచాయతీ ఎన్నికలకు సిద్ధమయింది. అందులో భాగంగా రిజర్వేషన్ల ప్రక్రియ ఆదివారం తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి సమక్షంలో చేగుంట మండల గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ప్రభుత్వ ఆదేశానుసారం 50% రిజర్వేషన్లకు లోబడి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రొటేషన్ పద్ధతి రిజర్వేషన్ల ఖరారును అధికారులు పూర్తి చేశారు. 42% బీసీ రిజర్వేషన్ల ప్రకారం గతంలో తీసిన రిజర్వేషన్లు చెల్లుకబాటు కాకపోవడంతో మళ్లీ రిజర్వేషన్లను మొదలుపెట్టి పూర్తి చేశారు. 2024 ఫిబ్రవరి నెలలో గత

మిగతా 2 లో..

# రాత్రికి రాత్రి 30 తులాల బంగారం గల్లంతు...

రోజురోజుకి మితిమీరుతున్న దొంగల హల్చల్..
లబోదిబో మంటున్న బాధితులు...
పోచారం గ్రామంలో భారీ దొంగతనం... కానరాని పోలీస్ పెట్రోలింగ్...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ సాయి దర్శన్ కాలనీలో భారీ దొంగతనం

మిగతా 2 లో..

# ఉత్సాహంగా ఎన్ సీసీ దినోత్సవం

కవాతుతో ఆకట్టుకున్న క్యాడెట్లు
అదనంగా మరో 80 మంది క్యాడెట్ల మంజూరు

**పటాన్ చెరు మేజర్ న్యూస్....** హైదరాబాదులోని గీతం డీమ్డ్




విశ్వవిద్యాలయంలో సోమవారం 77వ ఎన్ సీసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని దాదాపు 100 మంది క్యాడెట్లతో ఉత్సాహంగా నిర్వహించారు. 1948లో స్థాపించిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసీ), భారతదేశ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, సేవ, దేశ నిర్మాణాన్ని పెంపొందిస్తున్న విషయం విదితమే.ఈ వేడుకలు క్యాడెట్ల సమావేశం, కవాతుతో ప్రారంభమయ్యాయి. తరువాత గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జెండా ఎగురవేయగా, క్యాడెట్లు ఎన్ సీసీ ప్రతిజ్ఞ చేసి, విధి, జాతీయ విలువల పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.నిజామాబాదులోని ఎన్ సీసీ గ్రూపు ప్రధాన కార్యాలయ గ్రూప్ కమాండర్ కల్నల్ రాజేష్ కపూర్ ఎఫ్ఎఫ్ఎఫ్ఎస్ పథకం కింద అదనంగా మరో 80 మంది క్యాడెట్లను మంజూరు చేశారని ప్రొఫెసర్ డీ.ఎస్.రావు వెల్లడించారు. దీని వలన గీతం క్యాడెట్ల సంఖ్య 160కి పెరిగి, దాదాపుగా రెట్టింపు అయిందని, ఇకమీదట పూర్తి కంపెనీగా పనిచేయడానికి వీలు

మిగతా 2 లో..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**హుస్నాబాద్ మేజర్ న్యూస్:**



హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు సెంటర్ లో సుమారు 2000 క్వింటాల కొనుగోలు చేశామని ఇక్కడ లోడ్ చేసిన ధాన్యం శ్రీనిధి మిల్లు నంగునూరుకి పంపిస్తున్నట్లు సెంటర్ సిబ్బంది కలెక్టర్ తెలిపారు. పేమెంట్ వివరాలు ఆరా తీస్తూ ప్రతి రోజు లోడ్ కాగానే ట్రక్ షీట్ జెనరేట్ చెయ్యాలని సెంటర్ సిబ్బందికి తెలిపారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రాత్రి వేళల్లో టార్పలిన్ కవర్లు కప్పుకోవాలని రైతులకు తెలిపారు. కొనుగోలు మరియు పేమెంట్ లో ఎలాంటి జాప్యం కాకుండా, తేమ శాతం రాగానే గన్నిలలో నింపి వెంటనే లోడ్ చెయ్యాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.



# కుంట కట్ట తొలగింపుపై కేసు నమోదు

**తూప్రాన్మేజర్ న్యూస్:**


తూప్రాన్ పట్టణంలో ప్లాట్ల కొరకు దారి కోసం అవుసుల కుంట కట్ట ను చెర బట్టి నేల మట్టం చేసిన సంఘటనపై ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు స్పందించారు. సోమవారం రెండు శాఖల అధికారులు తవ్విన కట్ట ప్రదేశాన్ని పరిశీలించారు. కట్టను తవ్విన జేసీబి వెహికిల్ నంబరు సహాయం తో



మిగతా 2 లో..

# ఉత్సాహంగా ఎన్ సీసీ దినోత్సవం





(మొదటి పేజీ తరువాయి..)

కల్పిస్తుందన్నారు.సంగారెడ్డిలోని 33 (టి) బెటాలియన్ కింద పనిచేస్తున్న గీతం ఎన్ సీసీ గత ఐదేళ్లుగా శారీరక శిక్షణ శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో స్థిరంగా రాణించిందని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తెలిపారు.యువశక్తి %-% వికసిత్ భారత్ దార్శనికతకు అనుగుణంగా బాధ్యతాయుతమైన, దేశ భక్తి, క్రమశిక్షణతో కూడిన యువతను రూపొందించడంలో ఎన్ సీసీ కీలక పాత్ర పోషిస్తోందని ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ సీసీ అండర్ ఆఫీసర్ల సహకారంతో, కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ సమన్వయం చేశారు. వివిధ కార్యక్రమాలలో రాణించిన అత్యుత్తమ క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు. గీతం ఎన్ సీసీలో భాగంగా, క్యాడెట్ల ఐక్యత, గర్వాన్ని ప్రతిబింబించే గ్రూపు ఫోటో సెషన్ తో కార్యక్రమం ముగిసింది.

# రాత్రికి రాత్రి 30 తులాల బంగారం గల్లంతు...

(మొదటి పేజీ తరువాయి..)

చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్కు చెందిన ఉత్తమ్ జగదీష్ రిటైర్డ్ ఉద్యోగి కుటుంబ సభ్యులతో కలిసి పోచారం, పరిధిలోని సాయి దర్శన్ కాలనీలో నివాసము ఉంటున్నాడు. ఇటీవల కుటుంబ సభ్యులంతా కలసి ఈనెల 16 న ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లారు. ఇదే అదునుగా చూసిన దొంగలు ఇంటిలో ఎవరూ లేని సమయంలో నేరగాళ్లు తాళాలు పగలగొట్టి 30 తులాల బంగారం అపహరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించమని తెలిపారు.క్లూస్ టీమ్ తో వెళ్లి విచారణ చేపట్టామని తెలిపారు.సాయి దర్శన్ కాలనీ వాసుల వివరణ కోరగా.. భారీ మొత్తంలో బంగారం మాయం కావడంతో కాలనీలో కలకలం చెలరేగింది. దొంగలు ముందుగానే ఇంటిని రెక్కీ చేసినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నా మని,అని తెలిపారు.రాత్రి అయ్యిందంటే చాలు దోపిడీ దొంగలతో బెంబేలు చెందుతున్నాం అని కాలనీవాసులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. దొంగల దౌర్జన్యం పెరుగుతుంది, పోచారం గ్రామంలో ఇప్పటికైనా పోలీసులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

# ఎట్టకేలకు సర్పంచుల ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

సర్పంచుల పదవీకాలం పూర్తయిన పిదప ఎన్నికలు సకాలంలో జరగలేదు. దాంతో కేంద్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధికి ఇచ్చే నిధులు నిలిచిపోయాయి. గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవడం వల్ల ప్రయోజనం లేదని భావించిన ప్రభుత్వం గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించడం తప్పదని తలచింది. గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించడంతో,రిజర్వేషన్ల ప్రక్రియతో చేగుంట మండలంలోని గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు తూప్రాన్ రెవెన్యూ డివిజన్లో ఆదివారం ఆర్డిఓ జై చంద్రారెడ్డి సమక్షంలో జరిగాయి. ఈ ప్రకారం చేగుంట మండలంలోని జైత్రం తండా ఎస్టీ జనరల్, సోమ్లా తండా ఎస్టీ మహిళ, కసాన్పల్లి ఎస్టీ జనరల్, పెద్దశూనూర్ ఎస్సీ జనరల్, కరీంనగర్ ఎస్సీ మహిళా, చందాయి పేట్ ఎస్సీ మహిళా, పొలంపల్లి ఎస్సీ జనరల్, రుక్మాపూర్ బీసీ జనరల్, చేగుంట బీసీ మహిళ, వడియారం బీసీ జనరల్, కర్నాల్ పల్లి బీసీ మహిళ, ఉల్లి తిమ్మాయపల్లి బీసీ జనరల్, కిష్టాపూర్ బీసీ మహిళ, రెడ్డిపల్లి జనరల్, ఇబ్రహీంపూర్ జనరల్ మహిళ, చిన్న శివనూర్ జనరల్ మహిళ, అనంతసాగర్ జనరల్, రాంపూర్ జనరల్ మహిళ, చిటోజిపల్లి జనరల్, బోనాల జనరల్ మహిళ, మకరాజపేట్ జనరల్ మహిళ, పులమామిడి జనరల్, గొల్లపల్లి జనరల్ మహిళ, కొండాపూర్ జనరల్, వల్లభాపూర్ జనరల్ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ విధంగానే ఎన్నికలలో అభ్యర్థులు పోటీ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. 21 నెలలుగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు డిసెంబర్ నెలలో పూర్తికానున్నయని, అందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని తెలుస్తోంది. మంత్రివర్గ నిర్ణయం మేరకు ఎన్నికల కమిషన్కు ప్రభుత్వం ఈ రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కోరే అవకాశం ఉందని తెలుస్తోంది.

# మహిళాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ :



మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మాజీ జెడ్పీటిసి శారద భాస్కర్ రెడ్డి అన్నారు న్యాల్కల్ పీఏసీఎస్ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల స్వయం సహాయక సభ్యులకు అధికారులతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. అంతే కాకుండా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను త్వరలోనే అమలుపరిచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రభులు, ఎంపీడీవో షా గుప్త ఇఫత్, ఆర్ ఐ శ్యామ్ రావు నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన..

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మేలుకొలుపు పోలీసు కళాబృందం వారిచే డ్రగ్స్ నిర్మూలన,ఆన్ లైన్ మోసాలు,బాల్య వివాహాలు నిర్మూలించడం,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంవల్ల ప్రమాదాల గురుంచి అవగాహన కలిగించారు. సత్ప్రవర్తన కలిగి సంస్కార వంత ప్రవర్తనతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదగాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ఎస్ ఐ రాజేష్,మండల విద్యాధి కారి యాదగిరి, కళాబృందం ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ సురేందర్,జనార్దన్,ఇసాక్ లు,పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,రమేష్,ప్రవీణ్, శ్రీనివాస్, దేవయ్య,రోజా,శిరీష లు పాల్గొన్నారు.

# త్వరలో 161 హైవేపై సేఫ్టీ నిభంధనల ఏర్పాటు

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్

161వ జాతీయ ప్రధాన రహదారిపై జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ సూచనల మేరకు సేఫ్టీ నిభంధనలను డిసెంబర్ నెలాఖరులోగా ఏర్పాటు చేయనున్నట్లు నేషనల్ హైవే పీడి మాధవి సోమవారం తెలిపారు. ఇటీవల ఎంపీ సురేష్ షెట్కార్ నేషనల్ హైవే అథారిటీకి ప్రమాదాల నివారణకు పలు సూచనలిచ్చారు. దీంతో అధికారులు స్పందించి 161వ జాతీయ ప్రధాన రహదారిపై సోలార్ బ్రింకర్లు, ఎంబీసీబిలు. మెయిన్ రోడ్డులో రబ్బర్ స్ట్రిబ్స్. స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయనున్నట్లు పీడి తెలిపారు. ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ నుండి వచ్చిన జీఓ కాపీలను ఎంపీకి నేషనల్ హైవే ఇన్సిడెంట్ మేనేజర్ మోయినొద్దీన్, ఎక్స క్యూటీవ్ జహంగీర్ తదితరులున్నారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం.. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి..

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్

భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందన్నారు.. ఇటీవల బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎన్డీఏ కూటమికి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు చందుపట్ల అనిల్.. రహీం ధ్రువ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



# వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## 12 కోట్ల రూపాయలతో 150 అడుగుల రాజగోపురం..

## రాజగోపురం పుట్టింగ్ పనుల ప్రారంభోత్సవం

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని.. 12 కోట్ల రూపాయలతో 150 అడుగుల రాజగోపురం నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న రాజగోపురం పుట్టింగ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం వేలాది మంది దర్శించుకునే బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు, దాతల సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద రాజగోపురాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, పాలక మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, షేక్ హుస్సేన్, సీనియర్ నాగేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ, వినోద్, తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎక్సైజ్ కార్యాలయాన్ని విశిష్ట అతిథులతో ప్రారంభం...

## ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ కలిసి ప్రారంభించిన ఎక్సైజ్ కొత్త కార్యాలయం...





**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అమీన్ పూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఎక్సైజ్ కార్యాలయం ప్రారంభించి ప్రజాసేవకు ప్రాధాన్యమిస్తామని ఆయన అన్నారు. ఎక్సైజ్ కార్యాలయం ఆవిష్కృతం, ప్రజల సమస్యలు తీర్చడానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే అన్నారు. పటాన్ చేరు పారిశ్రామిక వాడ లో విచ్చలవిడిగా మత్తు పదార్థాలు, డ్రగ్స్ , గంజాయి, కొకైన్ వంటి మాలకత్తవ్యాల ప్రవాహాన్ని అరికట్టేందుకు ఎక్సైజ్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరారు. యువత భవిష్యత్తు ప్రమాదంలో పడకుండా ముందస్తు చర్యలు మరింత బలోపేతం చేయాలని ఆయన అభిప్రాయపడ్డాడు. నిషేధిత మాదక ద్రవ్యాల రవాణా వికరాలపై ప్రత్యేక నిఘా పెంచాలని ఆయన సూచించారు. డ్రగ్స్ సరఫరా చైన్ ను గుర్తించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ శాఖ దృఢంగా వ్యవహరించాలని కంకణ బద్దులుగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో ఎక్సైజ్ ఉన్నత అధికారులు, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మ వారి వార్షికోత్సవం



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని గిరిజనలు అనుసరిస్తున్నారు నిత్యం ధర్మక కార్యక్రమాలతో సన్మార్గం క్రమశిక్షణ వైపు నడుచుకుంటున్నారు నిజాంపేట్ మండలం బల్కం చేల్కా తండాలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది ఈనెల 23న తండాలో శ్రీ విశ్వపాలని జ్వాలాముఖి భవాని సమేత సేవాలాల్ మహారాజ్ మహా మందిరం 13వ వార్షికోత్సవం నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండాపూర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ ఇరాక్ పల్లి పీఠాధిపతి దేవిదాస్ మహారాజ్ పాల్గొన్నారు వారికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ మందిరం ధర్మకర్త మూడు కిషన్ సింగ్ లలితా భాయ్ దంపతుల ఆధ్వర్యంలో వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఉత్సవాల నేపథ్యంలో ఆదివారం శివ పార్వతి కళ్యాణం లలిత సహస్రనామ కుంకుమార్చన బోనాల ఊరేగింపు మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో భక్తులు ప్రాణవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఉచిత మెగా వైద్య శిబిరం

### *ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్*

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి సమీపంలో గల జిఎంఆర్ కాలనీలో ఈనెల 27వ తేదీన ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిబిరంలో కంటి పరీక్షలు, కళ్లద్దాలు, షుగర్, జనరల్ మెడికల్ అండ్, కార్డియాలజీ పరీక్షలను నిపుణులైన వైద్యులు అందిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిఎంఆర్ కాలనీవాసులు, పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దండే రమాకాంత్ విజ్ఞప్తి చేశారు.



# మండల రెవెన్యూ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్రంలో సోమవారం సిర్గాపూర్ మండలం ఏర్పడ్డనాటి నుండి ఇప్పటి వరకు అద్దె భవనంలో ఎమ్మార్వో కార్యాలయం సేవలందించడం జరిగింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కనీసం ఆ భవనం అద్దె ను కూడా కట్టలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఖేడ్ శాసనసభ్యులుగా పాత బకాయిలను కూడా చెల్లించడంతో పాటు ఎమ్మెల్యే గారి ప్రత్యేక చొరవతో మండల కేంద్రంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి నీ మరమత్తులు చేయించి దాన్ని ఉపయోగం లోకి తీసుకోవడంతో మండల రెవెన్యూ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం మండల కేంద్రంలోనీ ఉర్దూ పాఠశాల వెళ్ళే దారి కొరకు నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ఎమ్మార్వో కిరణ్ కుమారు డిప్యూటీ ఎమ్మార్వో హేమంత్, ఆరై మదన్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇందిరమ్మ చీరాల పంపిణీ





**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆడ బిడ్డకు నాణ్యమైన చీరలను అందించాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సొంత ఆడ బిడ్డల భావించి ప్రతి మహిళలకు నాణ్యమైన చీరాల పంపిణీ చేయాలని ఒక మంచి నిర్ణయంలో బాగంగా సోమవారం చీరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కొద్దిగా ఆలస్యం ఐనా తెలంగాణ ఆడబిడ్డలకు నాణ్యతతో కూడిన చీరలను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో హామీ ఇచ్చారు దానికి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం పేదింటి ఆడబిడ్డకు ఈరోజు చీరలు పంపిణి చేస్తున్నాం ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యం స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది టిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో 8 లక్షల కోట్లు అప్పు చేశారు అభివృద్ధి మాత్రం జీరో చేశారు రానున్న స్థానిక సౌంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రభుత్వానికీ బాసటగా నిలిచి గ్రామాల్ని మరింత అభివృద్ధి వైపు మల్లేల మనకు మనమే తొడ్పాటు చేసుకోవాలి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ ముక్య నాయకులు మండల ఉన్నతాధికారులు మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సేవలపై ఎమ్మెల్యే ఆరా... మెరుగుదలపై ఆదేశాలు...

## సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే.. అతి త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు..




**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి పనులు పూర్తయ్యాయని. అతి త్వరలో ఆసుపత్రికి సంబంధించిన పూర్తిస్థాయి సామాగ్రి రాబోతుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం ఆస్పత్రి వైద్యులు విభాగం అధికారులతో కలిసి ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 187 కోట్ల రూపాయలతో ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆసుపత్రి సివిల్ వరకు పూర్తి కావడం జరిగిందని, ఆపరేషన్ థియేటర్ స్కానింగ్ మెషిన్లు ఇతర పరికరాల కోసం 23 కోట్ల 56 లక్షల రూపాయల నిధులు వీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ షరీఫ్, ఈ ఈ రవీందర్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆస్పత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు సీనయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాలిక అదృశ్యం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

కూలిపనికి వచ్చిన బాలిక అదృశ్యం అయిన సంఘటన సోమవారం నాడు రాయికోడ్ మండలంలోని చెర్ల రాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది, స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం కర్నూల్ జిల్లా దేవన కొండ మండలం కోటకొండ(పి) గ్రామానికి చెందిన తెలుగు సుంకన్న(ముదిరాజ్) కూలీపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు, కూలీపనిలో భాగంగా రాయికోడ్ మండలం చెర్ల రాయిపల్లి గ్రామానికి చెందిన బయమ్మోళ్ల రాములు పొలంలో పత్తి ని తీయడానికి నెల రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి టెంట్ వేసుకుని నివసిస్తున్నారు,రోజులాగే ఆదివారం కూడా పొలంలో పత్తి ని తీసి వచ్చి తమ టెంట్ లో కుటుంబ సభ్యులు అందరూ భోజనం చేసి పడుకున్నారు,సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు లేచి చూడగా తమ చిన్న కూతురు తెలుగు శిరీష(16) కనిపించలేదు దింతో టెంటు చుట్టుపక్కల,చెర్ల రాయిపల్లి గ్రామంలో వెతికిన,గ్రామంలోని వారికి బంధువులకు చరవాణి ద్వారా విచారించగా ఆచూకీ తెలియక పోవడంతో తెలుగు సుంకన్న పోలీస్ ఠాణాలో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.



# మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మాటూర్ గ్రామంలో సోమవారం నాడు మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది ,అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ఇవ్వాలన్నదే సర్కారు లక్ష్యం అని తెలిపారు ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఎంతగానో చైతన్యవంతులు అవుతున్నారని అని అన్నారు.ఈయొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్, మాజీ ఉప సర్పంచ్ సంగన్న, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, హనుమన్న పటేల్, శ్యామన్న పటేల్, బసప్ప, సి ఏ జ్యోతి, గ్రూప్ వివో లీడర్ లక్ష్మి , మరియు గ్రూప్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాలాజీ నగర్‌లో రోడ్డుపై అక్రమ ఫెన్సింగ్..

## కాలనీ వాసులు ప్రజావాణిలో ఫిర్యాదు

**సంగారెడ్డి, మేజర్ న్యూస్.**



బాలాజీ నగర్ కాలనీలోని బాలాజీ టెంపుల్ (హరిహర క్షేత్రం) నుండి హిబ్రోస్ చర్చ్ వరకు ఉన్న 20 ఫీట్ల రోడ్డుపై అక్రమంగా ఫెన్సింగ్ వేసినట్లు కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు.సి. శిరీష ( విష్ణువర్ధన్ రెడ్డి), %H.No. 8-86 6, మంజీరా నగర్ రోడ్డులో సిమెంట్ పలకలతో బౌండరీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో రాకపోకలు పూర్తిగా అడ్డంకులయ్యాయన్నారు.గతంలో కూడా ఆమె ఇలాంటి ఫెన్సింగ్ వేసినప్పుడు కాలనీ వాసుల ఫిర్యాదుపై మున్సిపల్ సిబ్బంది వచ్చి తొలగించినట్లు వారు తెలిపారు. ఇప్పుడు మళ్లీ అదే చోట ఆక్రమణ జరగడం బాధాకరమని చెప్పారు.ఈ విషయంపై మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్యలు కనిపించలేదని, రహదారిపై ఉన్న అక్రమాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు కోరాలని వాసులు అభ్యర్థించారు



# పెద్ద కంజర్ల గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి




## : సిపిఎం డిమాండ్

**సంగారెడ్డి మెజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా కేంద్రం పెద్ద కంజర్ల గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, గ్రామంలోని విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న అంశంపై తక్షణమే సమగ్ర దర్యాప్తు జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.జయరాజ్, కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మాణిక్యం డిమాండ్ చేశారు. సోమవారం పెద్ద కంజర్ల ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు.నాయకులు మాట్లాడుతూ సర్వే నంబర్లు 120, 121, 125 లలో రెండేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం గ్రామంలో భూసేకరణ చేపట్టిందని, ఎకరాకు రూ.15.70 లక్షల నష్టపరిహారం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అనేక మంది రైతులకు పరిహారం అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో గ్రామస్తులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చి నేడు మాట తప్పుతున్నారని ఆరోపించారు. రెండు సంవత్సరాలు గడిచినా ఒక్క ఇంటి స్థలం కూడా ప్రజలకు కేటాయించలేదని విమర్శించారు.గ్రామంలోని సర్వే నంబర్లు 120, 121, 125లలో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతున్నా మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేక ఎకరాలు ఆక్రమించి యథేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నప్పుడు చూడనట్టు వ్యవహరిస్తూ, పేద ప్రజలు ఒక గజం అడుగు పెట్టినా పోలీసులు కేసులు పెడుతున్నారా? అని ప్రశ్నించారు.నేరేడు చెరువు సత్యనారాయణ రాజు, నరసింహరాజు చేతుల్లో చెరువు పూర్తిగా కబ్జా అయిందని, అరబిందో సమూహానికి చెందిన కంకర క్రషర్ యాజమాన్యం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా వినియోగిస్తూ రెవెన్యూ అధికారులతో అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు.ప్రస్తుతం పెద్దకం ప్రాంతంలోని భూములకు భారీ విలువ ఏర్పడిన నేపథ్యంలో భూకబ్జాలు పెరుగుతున్నాయని, వెంటనే జిల్లా రెవెన్యూ యంత్రాంగం సమగ్ర దర్యాప్తు చేసి ఆక్రమణలను అడ్డుకోవాలని, ఆ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాయిలు, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాగభూషణం, ముత్యాలు, మహిళలు సహా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# "కలెక్టర్ అమ్మ నా ఇల్లు నా మనుమరాళ్లకే ఇవ్వండి"

## ఆస్తి వివాదంతో కలెక్టర్ వద్దకు 82 ఏళ్ల వృద్ధురాలి విజ్ఞప్తి



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

ఇల్లు ఆస్తి వివాదాలతో జగడాలు ముదిరిపోతుండగా, ఓ 82 ఏళ్ల వృద్ధురాలు కన్నీరుమున్నీరై జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చి న్యాయం కోరిన ఘటన జిల్లాలో చర్చనీయాంశమైంది. ప్రశాంత్‌నగర్ కాలనీ (ఇ.నెం. 4-7-83) నివాసి కె. సత్యవతి సోమవారం కలెక్టర్‌ను కలిసి చేసిన విన్నపం హృదయ విదారకం."అమ్మా నా వయస్సు 82 ఏళ్లు. ఇక ఎవరి వద్దా తిరగలేను. నా ఇల్లు నా మనుమరాళ్లకే ఇవ్వాలని కోరుకుంటున్నా. నాపై జరుగుతున్న అన్యాయాన్ని ఆపండి" అంటూ ఆమె కలెక్టర్‌ను వేడుకుంది.సత్యవతి తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త వెంకటేశం (రిటైర్డ్ హెడ్మాస్టర్) 2016లో మరణించారు. అప్పటి నుంచి చిన్న కొడుకు కె.వి.ఆర్. గోవింద్ బాజాచారి, అతని భార్య, ఇద్దరు కుమార్తెలు (మనుమరాళ్లు) తనను మర్యాదగా చూసుకుంటున్నారని తెలిపారు. కరోనా సమయంలో సత్యవతికి తీవ్ర అనారోగ్యం రావడంతో కుటుంబం నాలుగు ఎకరాల భూమి అమ్మి రూ.65 లక్షలతో చికిత్స చేసి ప్రాణాలను కాపాడిందని పేర్కొన్నారు.అయితే పెద్ద కొడుకు జి.వి. శ్రీనివాస్ దంపతులు, పెద్ద కుమార్తె మంజువాణి తాను ఇల్లు వదిలిపెట్టాలని బెదిరిస్తూ, అవమానిస్తూ ఇంట్లో ఉండనివ్వడం లేదని సత్యవతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. తన మనుమరాళ్ల పేరుపై స్వచ్ఛందంగా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకొన్నానని, మున్సిపాలిటీ మ్యూటేషన్ కూడా పూర్తయ్యిందని తెలిపింది."అమ్మా కలెక్టర్ నా వృద్ధాప్యంలో నాకొచ్చిన ఓటమి భరించలేకపోతున్నా. దయచేసి నా ఇల్లు నా మనుమరాళ్ల పేరుతో మళ్లీ మ్యూటేషన్ చేయించండి. నేను ప్రశాంతంగా బ్రతకాలని మాత్రమే కోరుకుంటున్నా" అంటూ సత్యవతి కన్నీరు పెట్టుకుంది.ప్రాంతీయుల ప్రకారం ఈ కుటుంబ కలహం చాలా కాలంగా కొనసాగుతుండగా, వృద్ధురాలికి న్యాయం జరిగేలా అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విట్టలయ్య మృతి పట్ల సానుభూతి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గిర్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ లక్ష్మయ్య తండ్రి విట్టలయ్య మరణం పట్ల పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు సమన్వయ మాజీ మండల అధ్యక్షులు, గిర్మాపూర్ మాజీ సర్పంచ్ మల్లేశం ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పిస్తూ మల్లేశం మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధిలో పెద్దల పాత్ర అమూల్యమైనది. లక్ష్మయ్య గారి తండ్రి సేవలు గ్రామస్తులకు చిరస్మరణీయం. వారి మరణం గ్రామానికి పెద్ద లోటు" అని తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులకు నాయకులు పరామర్శ తెలియజేశారు.

# ప్రజావాణి 76 దరఖాస్తులు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**



జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 76 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .అలాగే ప్రజల ప్రాధాన్య సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , మాధురి డి.ఆర్.ఓ పద్మజ రాణి సంబంధిత శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# 13వ వార్డులో శానిటేషన్ డ్రైవ్



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులోని రోడ్ల పక్కన పోగైన చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. అదేవిధంగా మురుగునీటి కాలువలను శుభ్రం చేశారు. పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న స్వచ్ఛత పనులను శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ సూపర్వైజర్ హరీష్ స్వయంగా పర్యవేక్షించారు. మున్సిపాలిటీ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధి

## తహసిల్దార్ అశోక్

కొండాపూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన మీడియా కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్యశ్రీ, ఆర్ఐ రాజు, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ లను కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూమీడియా సమాజానికి అద్దంపట్టే శక్తి అని, ప్రజల సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి పాలకవర్గం, అధికారులు స్పందించేలా కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా వంతు అమూల్యమని భావించారు.పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం మంచి సంప్రదాయం అని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతి కార్యాలయం, ప్రతి గ్రామంలో కొనసాగాలని వారు అన్నారు.కార్యక్రమంలో నూతన మీడియా కమిటీ సభ్యులు, అధికారులు, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణులను కించపరిస్తే సహించము



## సంగారెడ్డి మండల బ్రాహ్మణ సంఘం

**సంగారెడ్డి, మేజర్ న్యూస్..**

హిందూ సంప్రదాయాలను, ముఖ్యంగా బ్రాహ్మణులను అవమానించే వ్యాఖ్యలు చేస్తున్న నాస్తిక సంఘానికి చెందిన జీడి సారయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సంగారెడ్డి మండల బ్రాహ్మణ సంఘం నాయకులు నేడు జిల్లా కలెక్టర్, ఎస్పీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు భారతదేశం



సనాతన ధర్మం, ఆధ్యాత్మికతకు ప్రతీక అని, అలాంటి పవిత్రమైన సంప్రదాయాలను కించపరిచేలా సారయ్య అసభ్య పదాలతో పాటలు పాడడం అత్యంత దుర్మార్గం అన్నారు. "అంగీ ఎందుకు తొడగవయ్య బాపనయ్య జంధ్యం ఎందుకు తీయవయ్య బాపనయ్య" అంటూ హిందూ సాంప్రదాయాలను అవమానించాడని, వెంటనే అతడిని అరెస్ట్ చేయాలి అని కోరారు. అలాగే, ఈ పాటను అప్లోడ్ చేసిన యూట్యూబ్ ఛానల్‌పై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, హిందూ భావాలను దెబ్బతీసే విధంగా ప్రచారం చేస్తున్న ఇలాంటి ఛానళ్లను శాశ్వతంగా తొలగించాలని విజ్ఞప్తి చేశారు. దేశ ప్రధానమంత్రి సైతం సనాతన ధర్మ విలువలను పాటిస్తున్నారని, అలాంటి సమయంలో కొందరు నాస్తికులు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించడం అసహ్యం అన్నారు. ఇలాంటివి కొనసాగితే మౌనం వీడమని బ్రాహ్మణ సంఘం నేతలు హెచ్చరించారు. వెంటనే ఆ వీడియోను యూట్యూబ్ నుండి తొలగించి, సంబంధిత ఛానల్ యజమానిపై కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో వైకుంఠపురం ప్రధాన ఆచార్యులు వర్ధాచార్యులు, సంగారెడ్డి మండల బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరలు, లైట్ల ప్రారంభం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని హరిదాస్ పూర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సందడి . గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడంతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన హైమాక్స్ విద్యుత్ లైట్లు అధికార ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్యశ్రీ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నర్సింలు పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రతి మహిళకు అందేలా ఇందిరమ్మ చీరల పంపిణీ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గ్రామంలో హైమాక్స్ లైట్ల ప్రారంభంతో గ్రామం మరింత వెలుగు%-%వెలుగులమయం అవుతుందని, రాత్రివేళ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేందుకు ఇది ఎంతగానో ఉపయుక్తం అవుతుందని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా వెలుగుల కోసం ప్రభుత్వం బృహత్తర కార్యాచరణ చేపట్టిందని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు



# నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రెహమాన్...

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



అక్బరుపేట భూంపల్లి మండల నూతన తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన రెహమాన్ ను శాలువాతో సన్మానించి స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. అనంతరం చైర్మన్ వెంకటయ్య ఎమ్మార్వో తో మాట్లాడుతూ ప్రజలకు ఉన్నత సేవలను అందించాలని కోరారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు నాయకుడు జన్నారెడ్డి అక్బర్ పేట మాజీ సర్పంచ్ స్వరూప బుచ్చయ్య ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతను పరామర్శించిన కొమ్మూరి

**చేర్యాల మేజర్ న్యూస్ ....**

చేర్యాల పట్టన కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచాల చిరంజీవులు అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేసుకున్నందున, ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి . వారితో పాటు పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం మండల అధ్యక్షులు కొమ్ము రవి, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మెన్ ఆడెపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ ,తడక లింగం, సీనియర్ నాయకులు, గూడ రాజిరెడ్డి, మహాదేవుని శ్రీనివాస్, కాశెట్టి ఉపేందర్ చింతల మల్లేశం, వినీత్ ,తదితరులు ఉన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయి పట్టివేత

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

గుట్టుచప్పుడు కాకుండా బీదర్ నుంచి హైదరాబాద్ వైపు తరలిస్తున్న ఎండు గంజాయిని సోమవారం నాడు మునిపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బీదర్ వైపు నుంచి హైదరాబాద్ వైపు తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో ఓ స్కూటిపై అనుమానం రాగా ఆపితనిఖీ చేయగా అందులో 115 గ్రాముల ఎండు గంజాయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఎండు గంజాయిని సరఫరా చేస్తున్న హైదరాబాద్ లోని చింతల్ కు చెందిన దేవరకొండ నాని, పల్లి సాయి పవన్ లను విచారించగా బీదర్ లోని ఇరానీ గల్లీలో తక్కువ ధర కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు వారు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన ఎండు గంజాయితోపాటు ఒక స్కూటి, రెండు సెల్ ఫోన్ లనుస్వాధీనం చేసుకోవడంతో నిందితులు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.



# జాతీయస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు విద్యార్థి ఎంపిక

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**




జాతీయస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు మద్దూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి సలాది ఆదిత్య ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత నెల రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ అండర్ 17 కోస్గి ప్రాంతంలో జరిగిన క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో జరిగే క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 25న కర్ణాటక రాష్ట్రం తూమకూరు జిల్లాలో జరుగుతున్న జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయికి ఎంపికైన ఆదిత్యను పాఠశాల ప్రిన్సిపల్ తోపాటు పీఈటి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కరాటే కిక్స్ తో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో దుబ్బాక విద్యార్థులకు చోటు....

## యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు...

## కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ హర్షనీయం..




**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో విజన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కిక్ ఛాలెంజ్‌ను నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 1,200 మంది పోటీదారులు పాల్గొని గతంలో నమోదైన రికార్డును బద్దలు కొట్టారు. మునుపటి రికార్డు ప్రకారం క్రీడాకారులు 7,86,000 (ఏడు లక్షల ఎనభై ఆరు వేల) కిక్స్ నమోదు చేశారు. కాగా ఈసారి జరిగిన కిక్ ఛాలెంజ్‌లో ఎనిమిది లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల (8,56,400) కిక్స్ నమోదై నూతన ప్రపంచ రికార్డుగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో యువ స్పోర్ట్స్ అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మార్గదర్శకత్వంలో దుబ్బాక పట్టణానికి చెందిన ఐదుగురు విద్యార్థులు కూడా పాల్గొని విశేష ప్రతిభ కనబర్చారు.లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైన ఈ కొత్త రికార్డును బద్దలు కొట్టిన బృందంలో దుబ్బాక పట్టణానికి చెందిన ఐదుగురు విద్యార్థులు ఉండటం స్థానికులకు గర్వకారణంగా నిలిచిందన్నారు.ఈ పోటీలో సత్తా చాటిన దుబ్బాక విద్యార్థులు ఐదుగురు విద్యార్థులు లక్షిత లోకేష్నిశాల్ హర్షవర్ధన్ శ్రీహన్స్ ఉన్నారు.ఈ సందర్భంగా యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ హర్షనీయం వ్యక్తం చేశారు.

# రైతులు తమ పంట పొలాలలో వరి కొయ్యలను కాల్చవద్దు

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

. రైతులు తమ పంట పొలాలలో వరి కొయ్యలను కాల్చవద్దని వరి కోయలు కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం తో పాటు మట్టికి కూడా నష్టం వాటిల్లుతుందని పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ సోమవారం అన్నారు.. రైతులు పంట పొలాలలో వరి కోయలను తగలబెట్టడం ద్వారా మట్టిలోని తేమ మొత్తం ఆవిరి అయిపోతుందని అంతేకాకుండా పంటకు మేలు చేసే ఎన్నో జీవరాసులు కూడా నశిస్తాయి అని వివరించారు.. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందని దీంతోపాటు భూమిలోని కొన్ని పోషకాలు నశించే అవకాశం కూడా ఉంటుందని వివరించారు.. వరి కోయల వల్ల ఎన్నో ప్రయోజనాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు..

## ఆన్ జాబ్ శిక్షణతో ఎంతో అనుభవం....

**రామాయంపేట మేజర్ న్యూస్**

చదువుతోపాటు అన్ జాబ్ శిక్షణ ద్వారా విద్యార్థులకు ఎంతో అనుభవం కలుగుతుందని ఒకేషనల్ విభాగం అధ్యాపకులు అశోక్ గౌడ్ శ్రీదేవి శ్రీనివాస చారి నర్సింలు గౌడ్ అన్నారు. సోమవారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒకేషనల్ విభాగం ఆఫీస్ అసిస్టెంట్ షీప్, అకౌంటెంట్ టాక్సేషన్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు పట్టణంలో గల పలు బ్యాంకులలో శిక్షణ పొందుతున్నారు. బ్యాంకుల పనితీరుపై విద్యార్థులకు బ్యాంకు మేనేజర్ తో పాటు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. అనంతరం అట్టి కోర్స్ అధ్యాపకులు మాట్లాడుతూ ఒకేషనల్ విద్యార్థులకు చదువులో భాగంగా రెండు నెలల పాటు ఆన్ జాబ్ శిక్షణ ఉంటుందన్నారు. దీంట్లో భాగంగా విద్యార్థులకు వివిధ బ్యాంకులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఖాతాదారులకు బ్యాంకు ద్వారా అందుతున్న సేవలపై విద్యార్థులు పూర్తి అవగాహన కల్పించుకుంటున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31 వరకు విద్యార్థులకు ఆజాబ్ శిక్షణ కొనసాగుతుందని వారు చెప్పారు. రెండు నెలల పాటు బ్యాంకుల పనితీరుపై పూర్తి అవగాహన కల్పించుకుంటే భవిష్యత్తులో బ్యాంకులలో ఉద్యోగాలు సాధించవచ్చని చెప్పారు.



# అయ్యప్ప మాలధారణ చేపట్టిన స్వాములు..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేటలోని వేణుగోపాల స్వామి ఆలయం లో అయ్యప్ప సన్నిధానంలో సోమవారం ఒకే మారు 43 మంది అయ్యప్ప మాలధారణ వేసుకుని అయ్యప్ప దీక్ష చేపట్టారు.. రామచంద్ర చారి గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములు మాల ధారణ స్వీకరించారు.. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి కఠిన దీక్ష చేపట్టి అనంతరం శబరిమలై తరలి వెళ్లనున్నట్లు గురుస్వామి రామచంద్ర చారి వివరించారు.. అయ్యప్ప దీక్ష చేపట వలన మానసిక ప్రశాంతతతో పాటు ఎన్నో ఉపయోగాలుంటాయన్నారు..

## ఇందిరమ్మ చీరల పంపిణీ ..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల వ్యాప్తంగా సోమవారం మహిళా గ్రూప్ సోదరీమణులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎంపీడీవో రాజిరెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలను గ్రూప్ మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిర శక్తి మహిళాలకు చీరలు అందించడం జరుగుతుందని. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అశోక్,ఇంచార్జ్ ఎంపీఓ నరసింహారెడ్డి, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పంజామహేందర్, సామలమహేష్,బాజా రమేష్, బొమ్మెన మల్లేశం,వివోలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# మహిళ మృతి...

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

లోకా సాయికిరణ్ తండ్రి ప్రభాకర్ వయసు: 28 సంవత్సరాలు వృత్తి :సాఫ్ట్ వెర్ ఇంజనీర్. అతని భార్య ప్రణతి భర్త సాయికిరణ్ వ:24 సంవత్సరాలు వృత్తి గృహిణి ఇద్దరు కలిసి ఇస్నాపూర్ గ్రామంలో నివసిస్తున్నారు. వీరు ఇద్దరు కలిసి ఈనెల 23-11-2025 నాడు సిద్దిపేటలో ఫంక్షన్ ఉండగా తమ బైక్ పై వచ్చినారని ఫంక్షన్ ముగించుకొని తిరిగి 24/11/2025 రోజున ఉదయం సిద్దిపేట నుండి హైదరాబాదుకి తిరిగి వెళుతుండగా మార్గమధ్యలో చెప్పాల గ్రామం శివారు ఎల్లమ్మ గుడికి కొంచెం దూరంలో సాయికిరణ్ అతని భార్య కలిసి వెళుతున్న తన బైకు వీళ్ళ ముందుగా వెళు తున్న ట్రాక్టర్ని ఢీ కొట్టగా బైక్ పై వెనకాల కూర్చున్న అతని భార్య లోక ప్రణతి అక్కడే కిందపడి చనిపోయినది. ఈ విషయం తెలిసిన సాయికిరణ్ తన తండ్రి లోక ప్రభాకర్ గ్రామం బీచ్కుంద కామారెడ్డి జిల్లా ఫిర్యాదు మేరకు మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సమత తెలిపారు.

# బాధిత కుటుంబీకులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన లచ్చపేట గ్రామ వాస్తవ్యులు ఉప్పునూతుల యాదగిరి గౌడ్ కుటుంబీకులను పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్ని భగవంతుని ప్రార్థించారు.దుబ్బాక వాస్తవ్యులు మత్స్య పరిశ్రామిక డైరెక్టర్ గుండబోయిన వెంకటేష్ కు కంటి ఆపరేషన్ అయి చికిత్స పొందుతుండగా వారిని పర.అర్థించారు.చీకోడు గ్రామ వాస్తవ్యులు నర్సింలు (కళాకారుడు) సోదరుడు లక్ష్మణ్ అనారోగ్యం తో మరణించగ వారి కుటుంబీకులను పరామర్శించారు.పోతారెడ్డి పేట గ్రామ వాస్తవ్యులు పాతూరి జీవన్ రెడ్డి తల్లి పుష్ప మరణించగా చైర్మన్ వెంకటయ్య వారి కుటుంబీకులను పరామర్శించారు.అనంతరం వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.చైర్మన్ వెంకటయ్య తో పాటు దుబ్బాక మాజీ మున్సిపల్ చైర్మన్ గన్నె వనిత భూమిరెడ్డి మాజీ కౌన్సిలర్లు బంగారయ్య శ్రీకాంత్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సిద్దిరములు మాజీ సర్పంచ్ శ్రీరామ్ రవీందర్ మల్లేశం గౌడ్ ప్రసాద్ బాణాల శ్రీనివాస్ పాతూరి కొండల్ రెడ్డి మహిపాల్ రెడ్డి టీచర్ మహిపాల్ సాజిత్ జహంగీర్ ఎర్రోళ్ల రాజు తదితరులు ఉన్నారు.

# పుస్తెల తాడు అపహరణ

**చేర్యాల మేజర్ న్యూస్ ....**

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో పట్టపగలే ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తి బంగారు పుస్తెలతాడు లాక్కెళ్ళి పోయాడు .బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ముస్త్యాల గ్రామానికి చెందిన సొంటె నరసమ్మ( 57) ఇంట్లో ఒంటరిగా ఉండడానికి గమనించిన గుర్తు తెలియని వ్యక్తి హెల్మెట్ ధరించడంతో తెలిసిన వారిగా భావించి మాట్లాడే క్రమంలో మెడలో ఉన్న సుమారు మూడున్నర తులాలున్న బంగారు పుస్తెల తాడును లాక్కెళ్ళి బైక్ పైన పరారైనట్లు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న చర్యాల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు

# మహిళలకు చీరలు అందించే విషయంలో ప్రభుత్వం విఫలం

**రామాయంపేట మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్న విషయంలో మహిళ గ్రూప్ మహిళలకి చీరలు అందించిన పెద్ద వివాదంగా మారింది. మహిళా గ్రూపులు మహిళలు ఓటేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందా అని గ్రూపులలో లేని మహిళలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం బచ్చు రాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ విషయంలో మహిళలు గొడవకి దిగారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందరు మహిళలకు చీరలు అందించే వారిని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా గ్రూపులో ఉన్నవారికి చీరలు అందించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వానికి వారు ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మహిళా గ్రూపు లేని మహిళలకు కూడా చీరలు అందించేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్వాతంత్ర్య సంగ్రామ రణనినాధం వందేమాతరం.



**చేర్యాల మేజర్ న్యూస్ ....**

బ్రిటీష్ తెల్లదొరల చేతిలో భంధీ అయిన భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసిన వందేమాతరం గీతం 150 ఏళ్ళు పురస్కరించుకుని ఈ రోజు చేర్యాల మండలంలో బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆద్వర్యంలో స్థానిక అంగడి బజార్ వద్ద విద్యార్థులతో మానవహారం చేపట్టి ప్రజలతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించారు వారు మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు.లక్షలాది మంది యువత ధేశ మాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించింది అని తెలిపారు.భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్ఫూర్తి వంత మైన రణనినాదం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరిలో మరొక సారి దేశభక్తి ని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందనితెలిపారు .ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ , సీనియర్ నాయకులు మన్నే సత్యవర్ధన్,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దిలింగం,కొట్టే చంద్రమౌళి,కుర్రారం బాల్ నర్సయ్య, అవుశెర్ల నరసింహులు,ఆరేళ్ల సురేందర్,గుడ్ల అంజయ్య ,వెలుగుల వినయ్,మండల ఉపాధ్యక్షులు కేతోజు చంద్రశేఖర్ ,మండల కార్యదర్శి గంధాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు కేతోజు సాయి కుమార్ చారి,మారబోయిన మహేష్,నరేష్, గుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- సాయంత్రం వాహనాల తనిఖీలు తప్పనిసరి.**

**- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేయాలి.**

**- గ్రామాల్లో సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**







**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లా కొల్చారం పోలీస్ స్టేషన్ తనకి నిర్వహించిన జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు.మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ ఆవరణ పరిశుభ్రతపై సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీసీ కెమెరాల పనితీరు గురించి కూడా ఎస్‌హెచ్ఓ నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ సాయంత్రం వాహనాల తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువులను అడిగి తెలుసుకున్నారు.విధుల పరంగా ఎలాంటి సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి సంసిద్ధతతో ఉండాలని, మండలాలు మరియు గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో జరిగే ఆసాంఘిక కార్యకలాపాలు, సామాజిక విఘాతం కలిగించే అంశాలపై సమగ్ర సమాచారం రాబట్టేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మించుకోవాలని సిబ్బందికి సూచించారు.గ్రామాల్లో ప్రజలకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, వుమెన్ హరాస్మెంట్ వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రూరల్ సీఐ జర్జ్ మరియు కూల్చారం ఎసై అహ్మద్ మోహినొద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించి రూ.10వేల సాయం చేసిన రాజేశ్వర్ రెడ్డి.

**చేర్యాల మేజర్ న్యూస్ ...**



చేర్యాల : చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు గ్యాస్ సిలిండర్ పేలి సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, విషయం తెలుసుకున్న కే.ఆర్.ఆర్ ట్రస్ట్ అధినేత కరెడ్ల రాజేశ్వర్ రెడ్డి సోమవారం సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్వరామర్శించి ధైర్యం కల్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10,000 వేల ఆర్థిక సాయం అందజేశారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ...



**సిద్ధిపేట్ మేజర్ న్యూస్**

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం చిట్టాపూర్ గ్రామంలో వెలుగు సమైక్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే గారి లావణ్య తీగల సులోచన సిద్ధిని రాజమణి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నగరం లక్ష్మీ నర్సవ్వ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధిని రాజ మల్లయ్య బోనాల ఎల్లం ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఫిషర్మెన్ జంగి బిక్షపతి గ్రామ వెలుగు సమాఖ్య సి ఏ లు సిద్ధిని లింగవ్వ సర్వే గారి రుక్మిణి వెలుగు సమాఖ్య సంఘాల మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు పెద్దన్నగా నాణ్యతతో కూడిన చీర (సారే) పంపిణీ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి ఆదేశాలతో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమమని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపకూడదు.....

**సిద్ధిపేట్ మేజర్ న్యూస్**

మద్యం సేవించి వాహనాలు నడపకూడదని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ సూచించారు. సోమవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన వారికి మొదటిసారి 10000 రూపాయలు రెండోసారి 15000 ఆరు నెలలు జైలు శిక్ష విధించబడుతుందని అన్నారు. వాహనదారులు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. లేనియెడల కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ తో పాటు కానిస్టేబుల్ అనిల్, గణేష్ తదితరులు ఉన్నారు.



## మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో, వందేమాతరం గీతాలాపన కార్యక్రమం.

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.



వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ శివారులో గల మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో సోమవారం నాడు ప్రత్యేకంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించినారు. 1870 సంవత్సరంలో బంకించంద్ర చటర్జీ సంస్కృత భాషలో రాసి న,ఆనంద్ మఠ్ ,నవల నుండి గ్రహించబడినది. 1896 సంవత్సరంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గేయాన్ని ఒక సభలో లయబద్ధంగా పాడి నారు.అప్పటినుండి గేయం ,యావత్ భారతదేశం అంతట వ్యాపించి, ప్రజల నోట పాటగా మారి, బ్రిటిష్ వారిని గజగజ వణికించింది. 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా !ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎం చంద్రశేఖర్ తెలిపినారు. ప్రతి విద్యార్థి ,ప్రతి భారతీయ పౌరుడు , మాతృదేశాన్ని, మాతృమూర్తిని, మాతృభాషను మరువరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,ఎం దీన సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు, భూమయ్య ,అశోక్ కుమార్, అరవింద్ ,అనిల్, శివమూర్తి, వెంకట్రావు మొదలగు వారు పాల్గొన్నారు.

# నిరుపేదల కలలను దోపిడీ చేసిన డబుల్ బెడ్ రూమ్ మోసగాడు...

### డబ్బులు ఇవ్వమని బాధితులు ఇంటికి వెళ్తే కుక్కలతో దాడి చేయించాడు...

అమీన్ పూర్ మేజర్ న్యూస్



డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తానని చెప్పి నమ్మబలికి పేదల నుంచి డబ్బులు తీసుకున్న వ్యక్తి మోసం బయటపడింది. ఇది ఎక్కడో కాదండి హైదరాబాద్కు కూత వేటు దూరంలో,వివరాలకు వెళితే అమీన్ పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట్ కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ లు, డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరి దగ్గర నుంచి మూడు నుంచి, నాలుగు ఐదు లక్షలు వసూలు చేశాడు అంటూ బాధితులు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు.అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేటకు చెందిన బిహెచ్ఇఎల్ ఎంప్లాయ్ ప్రసన్నకుమార్ పై కేసు నమోదు చేయాలంటూ బాధితులు పోలీస్ స్టేషన్ ముందు మొరపెట్టుకున్నారు.బాధితులు మాట్లాడుతూ...జోష్ బ్రదర్ అనే మధ్యవర్తి ద్వారా పరిచయమైన ప్రసన్నకుమార్, ఒక్కొక్కరి నుంచి ఒక్కొక్క స్టైల్ లో డబ్బులు దండుకున్న ప్రసన్న కుమార్ అంటూ మండిపడ్డ బాధితులు. మొత్తం 69 మంది బాధితుల నుండి 2 కోట్లకు పైగా డబ్బులు తీసుకున్నాడు అంటూ బాధితులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ పేరును ఉపయోగించి ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.2021 నుంచి నేడు రేపు ఇప్పిస్తాన్ మంటూ మాయమాటలు చెప్పి తప్పించుకొని తిరుగుతున్న ప్రసన్న కుమార్. కృష్ణారెడ్డి పెట్ లోని ప్రసన్నకుమార్ ఇంటికి వెళ్తే వాచ్మెన్ కుక్కలతో దాడి చేయిస్తున్నాడని బాధితులు పోలీసుల ముందు కంటతడి పెట్టుకున్నారు. మాకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోయినా సరే మా డబ్బులు మాకు ఇప్పించాలని పోలీసులను వేడుకున్న బాధితులు.

## నేరస్థులు చట్టం నుండి ఎవ్వరు తప్పించుకోలేరు సిఐ హన్మంతు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్



సొసైటీలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,అసాంఘిక కార్యకలాపాలు,చట్టవ్యతిరేకమైన పనులు చేసే వారిపై పోలీసుల ధేగ కన్ను ఉంటుందని జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హన్మంతు అన్నారు, సోమవారం నాడు పోలీసు స్టేషన్ ఆవరణలో పాత నేరస్థులను బైండోవర్ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రౌడీషీటర్లు ఎవరినైనా బెదిరించిన,అక్రమ వసూళ్లు పాల్పడిన శాంతిభద్రతలకు విఘాతం కల్గించే వారిపై డీజీ,ఎస్పీల ఆదేశానుసారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోని జైలుకు పంపుతామని హెచ్చరించారు ,పోలీసుల విధులకు ఆటంకం కల్గించిన,అవమానించిన,అవహేళన చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు,సర్కిల్ లో మొత్తం 39 మంది రౌడిసీటర్ల ఉన్నారని,వారందరికీ బైండోవర్ చేసి క్రమశిక్షణ రహిత కార్యకలాపాలు చేపడితే చర్యలు ఉంటాయని,వారందరిపై ఎప్పుడూ పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని,ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా మసులుకోవాలనీ సూచించారు.ఈయొక్క కార్యక్రమంలో స్థానిక ఎస్సై యం.చైతన్య కిరణ్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు తీగలకు తగిలి వరి కోత మిషన్ దగ్ధం...

### ప్రమాదం నుండి బయటపడిన డ్రైవర్...

### మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది..

గుమ్మడిదల మేజర్ న్యూస్

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో వరి పొలంలో వరి కోస్తుండగా పొలం పై నుండి పోయిన కరెంటు తీగలు, డ్రైవర్ పనిలో నిమగ్నమై పైన ఉన్న కరెంటు వైర్లను గమనించక పోవడంతో ప్రమాదవశాత్తు వరి కోస్తున్న మిషన్ తగలడంతో వెంటనే షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు పెద్ద ఎత్తున చెలరేగినట్లు తెలిపారు అప్రమత్తమైన డ్రైవర్ నవీన్ వరి కోత మిషన్ నుండి దూకడంతో ప్రాణాపాయంతో బయటపడడం జరిగింది. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆదుపు చేశారు. పూర్తిగా వరి కోత మిషన్ దగ్ధం కావడంతో దాదాపుగా 10 లక్షల నష్టం వాటిల్లినట్లు వరి కోత మిషన్ యజమాని తెలిపారు.



## 16మేకలు మృతి

న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :

పత్తి చేను లో మేకలు మేస్తూ.. 16 మేకలు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండలం మొలకలపాడులో సోమవారం నాడు జరిగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మొలకలపాడు గ్రామానికి చెందిన మేతరి సంజీవ్ అనే మేకల కాపరి తన వద్ద ఉన్న మేకలను తీసుకొని గ్రామ శివారులో మేపేందుకు వెళ్లేవాడు. అయితే రోజు మాదిరిగానే సోమవారం కూడా మేకలుమేపేందుకు వెళ్లాడు. అయితే ఓ పత్తి చేనులో మేకలు మేస్తుండగా ఒక్కసారిగా గిలగిల కొట్టుకొని సంజీవ్ కళ్లేదుట మేకలుమృతవాత పడ్డాయి. దీంతో సుమారు రూ.2.5లక్షల నష్టం వాటిల్లిందని బాధిత మేకల కాపరి సంజీవ్ తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన విషయాన్ని బాధిత మేకల కాపరి సంజీవ్ ను అడిగి తెలుసుకున్నారు. కాగా మేకలు ఎలా మృతి చెందాయి.. పత్తి చేనుకు ఏమైనా పురుగుల మందుల కొట్టారా.. ఇంకేమైనా.. ఉందా.. అనే విషయాలు ఇంకా తెలియాల్సి ఉంది..

## అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్...



అమీన్ పూర్ మేజర్ న్యూస్

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కాలనీలో మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయ విస్తరణ సౌకర్యాల అభివృద్ధి పై స్థానికులతో చర్చించారు సామాజిక సేవ కార్యక్రమాలు పాల్గొనేందుకు భక్తులకు పిలుపునిచ్చారు ప్రజా కల్పనతో పనిచేసే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో కార్యక్రమం ఎంతో విశిష్టంగా కొనసాగిందని అన్నారు. భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి దర్శనం చేసుకున్నానని ఆయన తెలిపారు. మణికంఠుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

సిద్దిపేట్ మేజర్ న్యూస్



మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళ సంఘం అధ్యక్షులు శేషమ్మ, సుశీలమ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు నర్సింలు, పెంటప్పలు పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రతి మహిళకు అందేలా ఇందిరమ్మ చీరల పంపిణీ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకుల నేరుగా చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వనితా, ఫీల్డ్ అసిస్టెంట్ అనంత్ రామ్, ఐకెపి సిబ్బంది మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.